# కర్నూలు | నంద్యాల వార్త

21 జనవరి 2026 బుధవారం పేజీలు 4


## అసాంఘిక కార్యకలాపాలపై.. ఉక్కు పాదం ..!

: పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్..

: నేర నియంత్రణ కు కఠిన చర్యలు తీసుకోవాలి..

పెండింగ్ కేసులపై ఆరా..



**పెద్దకడబూరు జనవరి 20 ప్రభాతవార్త :**
పెద్దకడబూరు పోలీసు స్టేషన్ ను కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించారు పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై ఆరా తీశారు కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలన్నారు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల పై పోలీసులకు పలు సూచనలు చేశారు ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణ కు కఠిన చర్యలు చేపట్టాలన్నారు బాధితులు పోలీసుస్టేషన్ ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు అప్పుడే పోలీసులపై ప్రజలకు నమ్మకం వస్తుందన్నారు సైబర్ నేరాల పై, మహిళ చట్టాల పై, నూతన చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు పోలీసుల పనితీరుపై ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు ఎస్పీ తో పాటు ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి , కోసిగి సర్కిల్ సిఐ మంజునాథ్ , పెద్ద కడబూరు ఎస్సై నిరంజన్ రెడ్డి ఉన్నారు

## ఆదోని ఎమ్మెల్యే.. పార్థసారథి.. ఖబర్దార్..!

: టీడీపీ నాయకులు మధిర సొసైటీ డైరెక్టర్ మగ్దుం భాష .

: మీ బిజెపి నాయకులు 60 అడుగుల రోడ్డును కబ్జా చేయడానికి చూశారు.. అది కనపడలేదా ఎమ్మెల్యే గారు..!

**ఆదోని క్రైమ్ జనవరి 20 ప్రభాతవార్త :**
ఆదోని మండలంలో సొసైటీ డైరెక్టర్ కబ్జా చేశాడంటూ విస్తృతంగా ప్రచారం జరిగింది అయినా మాకు ఎటువంటి సంబంధం లేదు సహస్ర ఎస్టేట్ మాదే మాది ప్రైవేట్ వెంచర్ మేము స్మశానాన్ని కబ్జా చేయలేదు ఎమ్మెల్యే పార్థసారథి గారు టిడిపి నాయకుల పై అనవసరమైన నిందలు వెయ్యొద్దు నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడండి మీ ఇష్టానుసారంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదు తెలుగుదేశం పార్టీ నాయకుల పై డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారు రెండు సంవత్సరాల నుంచి రెండు సంవత్సరాల నుంచి టిడిపి నాయకులకు ఎటువంటి పనులు జరగడం లేదు అయినా మీ గడప తొక్క లేదు . మీ మీద సీఎం చంద్రబాబు నాయుడు గారికి, నారా లోకేష్ గారికి ఫిర్యాదు చేస్తాం రెండు సంవత్సరాలలో టిడిపి నాయకులు ఒక్క కబ్జా చూపించండి అనవసరంగా మిడిమిడి జ్ఞానంతో మాట్లాడొద్దండి సహస్ర ఎస్టేట్ ప్రైవేట్ వెంచర్ మీరు వెళ్లి చూసిన భూమి ప్రభుత్వ భూమి ఆ భూమికి మాకు ఎటువంటి సంబంధం లేదు మీడియా సమావేశంలో మాట్లాడిన మధిర సొసైటీ డైరెక్టర్ మగ్దుం భాష .



# అభివృద్ధి పేర.. హంద్రీ చెర..!

- ఆక్రమణదారులకు ఊతమిచ్చేలా అధికారుల నిర్ణయాలు
- నదిని ఆక్రమించి వాకింగ్ ట్రాక్, పార్కుల నిర్మాణాలు
- ఇప్పటికే బఫర్ జోన్లలో అక్రమ కట్టడాలు
- కుచించుకుపోతున్న పరివాహక ప్రాంతం
- కర్నూలు నగరానికి పొంచి ఉన్న ముంపు ప్రమాదం



**హంద్రీ నది ఆక్రమణకు గురవుతోంది. అక్రమ కట్టడాల నిర్మాణంతో నానాటికి కుచించుకుపోతోంది. బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవలసిన అధికారులే నదిలోకి చొరబడి వాకింగ్ ట్రాకులు, పార్కులు నిర్మిస్తుండడంతో అక్రమ కట్టడాలకు మరింత ఊతమిచ్చినట్టుగా పరిస్థితి తయారయింది. దీంతో నగర ప్రజలను ముంపు భయం వెంటాడుతోంది. ఎప్పుడు ఏమవుతుందోనన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.**



**కర్నూలు జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి :**
హంద్రీనది తుంగభద్ర నదికి ఉప నది. పత్తికొండ ప్రాంతంలో మొదలై గాజులదిన్నె ప్రాజెక్టును నింపుకుని కోడుమూరు మీదుగా కర్నూలు నగరాన్ని రెండుగా చీల్చుకుంటూ ప్రవహించి చివరికి తుంగభద్రలో కలుస్తుంది. ఈ నదికి ఇరువైపులా విస్తారమైన బఫర్ జోన్ ఉంది. అలాంటి ఈ నదిలో జోరుగా అక్రమ కట్టడాలు చేస్తున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ అధికారులు నోటీసులకే పరిమితం అవుతున్నారు. నదిలోనే ..

• వివరాలు 2లో

## నీతి ఆయోగ్ నిధులతో మద్దికెర మండలాభివృద్ధి

: రూ.1 కోటి అభివృద్ధి పనుల ఆమోదం

: యాస్పిరేషనల్ బ్లాక్‌గా అవార్డు సాధించిన మద్దికెర



**కర్నూలు, జనవరి 20, ప్రభాతవార్త :**
నీతి ఆయోగ్ ద్వారా యాస్పిరేషనల్ బ్లాక్‌గా ఎంపికై అవార్డు సాధించిన మద్దికెర మండలంలో రూ.1 కోటి వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆమోదం లభించిందని జిల్లా కలెక్టర్ ఏ.సిరి తెలిపారు. మంగళవారం ఢిల్లీ నుంచి నీతి ఆయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఈ అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మద్దికెర మండలంలో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలు, హెల్త్ క్లినిక్స్, ఆర్వో ప్లాంట్లు, ఫిల్టర్ బెడ్స్, మినీ ట్యాంకులు తదితర అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించగా, వాటికి నీతి ఆయోగ్ అధికారులు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. అలాగే చిప్పగిరి మండలంలో రూ.1.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కూడా అనుమతి లభించిందని తెలిపారు. ఈ రెండు మండలాల్లో ఆమోదించిన పనులను వేగవంతంగా అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, సిపిఒ భారతి, జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి విజయ, డీఎం అండ్ హెచ్‌వో భాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్.ఇ. మనోహర్, జిల్లా ఆస్పిరేషనల్ బ్లాక్స్ కోఆర్డినేటర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణమ్మపై కేబుల్ బ్రిడ్జి అద్భుతం.. తిరుమల యాత్ర లక్ష్యవారధి

- దేశంలోనే మొదటి హైబ్రిడ్ డిజైన్ బ్రిడ్జి
- ఈబ్రిడ్జి నిర్మాణంతో రెండు రాష్ట్రాల మధ్య తగ్గనున్న దూరం





**కొత్తపల్లె, జనవరి 20, ప్రభాతవార్తః**
దక్షిణభారత యాత్ర రంగానికి మకుటమైన తిరుమల వెంకటేశ్వర దర్శనానికి వెళ్లె భక్తులకు రవాణా రంగానికి సోమశిల సిద్దేశ్వర వంతెన ఒక ప్రదాయిని కాబోతుంది. దశాబ్దాల కల నెరవేరుతూ కృష్ణమ్మపై నిర్మించడానికి తలపెట్టిన కేబుల్ బ్రిడ్జి రెండు రాష్ట్రాల మధ్య దూరాన్ని తగ్గించడమే కాకుండా పర్యాటకరంగంలో సరికొత్త చరిత్ర సృష్టించబోతుంది.

90 కిలోమీటర్ల దూరం మాయంః ప్రస్తుతం తెలంగాణ ప్రాంతం హైదరాబాద్ నుంచి తిరుపతి, కడప జిల్లాలకు వెళ్లాలంటే జాతీయ రహదారి 44పై కర్నూలు మీదుగా ప్రయాణించాలి. ఈమార్గంలో ట్రాఫిక్ రద్దీతో పాటు దూరం ఎక్కువ ఈ కొత్తవంతెన ఎన్‌హెచ్-167కే అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి తిరుపతికి దూరం సుమారు 90 కిలోమీటర్ల మేర తగ్గుతుంది. ప్రయాణ సమయం కూడ 3 గంటలు ఆదా అవుతుంది.

**సాంకేతికత అద్భుతంః** దేశంలోనే మొదటిదిః ఈవంతెన కేవలం ఒక రవాణా మార్గం మాత్రమే కాకుండా భారతీయ ఇంజనీరింగ్ నైపుణ్య నిదర్శనం. హైబ్రిడ్ డిజైన్ ది కేబుల్ స్టేడ్ మరియు సస్పెన్షన్ పద్దతులతో కూడిన వంతెన ఈతరహా నిర్మాణం భారతదేశంలో ఇదే మొదటిది. ఐకాన్ నిర్మాణం రూ.1082 కోట్లకు పైగా వ్యయంతో కృష్ణానదిపై సుమారు 2.5 కిలోమీటర్ల పొడువున అద్భుతమైన రీతిలో నిలువనుంది. వంతెనపై నుంచి నల్లమల అందాలను వీక్షించేవిధంగా వీవ్‌పాయింట్స్ కాలినడకదారి ఏర్పాటు చేయనున్నారు. గతంలో సోమశిల వద్ద జరిగిన పడవ ప్రమాదాలు ఎంతో మందిని బలిగొన్నాయి. ఆ చేదు జ్ఞాపకాలను తుడిచివేస్తు ఈ వంతెన సురక్షిత ప్రయాణాన్ని అందించనుంది. ముఖ్యంగా భారీ వాహనాలు కర్నూలు వెళ్లకుండా నేరుగా నంద్యాల వైపు వెళ్లడం ప్రమాదతీవ్రత తగ్గుతుంది. ఈ వంతెన వల్ల రెండు రాష్ట్రాల్లోని వివిధ వర్గాలకు భారీ ప్రయోజనం చేకూరనుంది.

**గతం ఓ కన్నీటిగాథ 61 మంది జల సమాధిః** ఈవంతెన అవశ్యకత వెనుక ఎంతో వేదన ఉంది. 2007 జనవరి 18న సంక్రాంతి పండుగ ముగించుకొని తిరిగి వస్తున్న తరుణంలో సిద్దేశ్వరం-సోమశిల మధ్య కృష్ణానదిలో ప్రయాణిస్తున్న పడవ బోల్తాపడింది. ఈప్రమాదంలో దాదాపు 61 మంది ప్రాణాలు కోల్పోయారు. వంతెన లేకపోవడంతో నిత్యం ప్రాణాలకు తెగించి పుట్టిలు, నావాలపై ప్రయాణించడమే ఈమరణాలకు కారణమయింది. ఈవంతెన నిర్మాణం ఇప్పుడు సురక్షిత ప్రయాణం అందించనుంది. తెలంగాణ రాష్ట్రం కల్వకుర్తి నుంచి కృష్ణానది...

• వివరాలు 2లో

## జిల్లాలో దేశంలోనే అతిపెద్ద మెగావాట్ల సింగిల్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్టు

-డిసెంబరు నాటికి ప్రాజెక్టు ప్రారంభ లక్ష్యం : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, జనవరి 20, ప్రభాతవార్త ప్రతినిధిః**
నంద్యాల జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందే దిశగా దేశంలోనే అతిపెద్ద 600/1200 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన సింగిల్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం (బిఈఎస్ఎస్) ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్లో సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఈసిఐ) ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో ఏర్పాటు కానున్న భారీ బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఎస్ఈసిఐ డైరెక్టర్ శివకుమార్, డిప్యూటి మేనేజర్లు శుభంమి శ్రా రోహిత్ చౌహాన్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం నందిపాడు గ్రామంలో 38.4 ఎకరాల విస్తీర్ణంలో ఎస్ఈసిఐ ద్వారా 600/1200 మెగావాట్ల సామర్థ్యంతో బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టు స్థాపనకు భారత ప్రభుత్వం అనుమలు మంజూరు చేసిందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశంలోనే అతిపెద్ద బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టు నంద్యాల జిల్లా రావడం గౌరవమని ఇది రాష్ట్రానికే కాకుండా అంతర్జాతీయస్థాయిలో కూడ నంద్యాల జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తుందన్నారు. డిసెంబరు నాటికి ప్రాజెక్టును ప్రాంభించాలనే లక్ష్యంతో ఎస్ఈసిఐ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఎస్ఈసిఐ డైరెక్టర్ శివకుమార్ మాట్లాడుతూ చాల తక్కువ సమయంలో భూ కేటాయింపు పూర్తిచేసి ప్రాజెక్టుకు అనుకూల వాతావరణం కల్పించిన జిల్లా కలెక్టర్ రాజకుమారిని ప్రత్యేకంగా అభినందించారు. వేసవి కాలంలో లేదా అత్యవసర పరిస్థితుల్లో దేశంలోని ప్రధాన నగరాలకు విద్యుత్ కోతలు లేకుండా తక్షణమేన 1200 మెగా వాట్ల విద్యుత్ సరఫరా చేయడమేనని ఆయన వివరించారు. ఇంధన వనరులైన సౌర, పవన శక్తుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో అవసరమైనప్పుడు విద్యుత్ నిల్వ చేసి అవసరమైన సమయాల్లో గ్రిడ్‌కు సరఫరా చేసేలా ఈప్రాజెక్టును రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఈసమావేశంలో నంద్యాల డిఆర్వో రాము నాయక్, నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, డోన్/బనగానపల్లె ఇంచార్జీ ఆర్డీఓ నరసింహులు, పరిశ్రమల శాఖ జీఎం మహబూబ్ బాష, నేడ్కాప్ అధికారి వీరేంద్రతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తుంగభద్ర జలాశయం గేట్లు నిర్మాణం పనులు పరిశీలన

- ఏపీ ఇంజనీరింగ్ సలహాదారుడు కన్నయ్యనాయుడు



**హొలహర్వి, జనవరి 20, ప్రభాతవార్త;**
తుంగభద్ర జలాశయం గేట్ల నిర్మాణం పనులను ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ సలహాదారుడు కన్నయ్యనాయుడు మంగళవారం పరిశీలించారు. డ్యాం గేట్లు ఏర్పాటు, నిర్మాణం పనులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగభద్ర జలాశయంలో 33 గేట్లు కొత్తగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గేట్ల తయారీ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. 18వ గేటు విజయవంతంగా అమర్చడం జరిగిందని ఆయన తెలిపారు. త్వరలో 20, 27వ గేట్లను అమర్చడం జరుగుతుందని తెలిపారు. తుంగభద్ర జలాశయంలో 15 గేట్లు ఏపీకి వస్తాయని తెలిపారు. మిగతా 18 గేట్లు కర్ణాటక పరిధిలోకి వస్తాయన్నారు. మొత్తం 33 గేట్లు కొత్తగా ఏర్పాటు కోసం రూ.55 కోట్లు నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గేట్ల నిర్మాణం కోసం రూ.20 కోట్లు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జనవరి 10వ తేదీన కాలువకు నీటిని బంద్ చేయడం జరిగిందన్నారు. జూన్ నెల ఆఖరిలోపు గేట్ల నిర్మాణం పూర్తి అయ్యేలా అన్నివిధాలా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈయన వెంట ఎస్ఈ నారాయణనాయక్, జేఈ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాన్ని స్థాపించేందుకు అవతరించిన స్త్రీమూర్తి కన్యకాపరమేశ్వరీ అమ్మవారు : జిల్లా ఎస్పీ

**నంద్యాల, జనవరి 20, ప్రభాతవార్త ప్రతినిధిః**
సమాజ శ్రేయస్సుకోసం, ధర్మరక్షణ కోసం ఆత్మార్పణ చేసిన త్యాగమూర్తి శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారు అని జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ అన్నారు. శ్రీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కన్యకాపరమేశ్వరీ ఆత్మార్పణ దినోత్సవం



అంటే వాసవి మాత తన భౌతిక దేహాన్ని విడిచిపెట్టి పరమాత్మలో లీనమైన పవిత్రమైన రోజు. ఆర్యవైశ్యులు ఈరోజును అత్యంతభక్తి శ్రద్దలతో జరుపుకుంటారు. పురాణాల ప్రకారం పార్వతీదేవి పరమశివుడిని వివాహం చేసుకోవడానికి కన్యగా ఉండి ఘోర తపస్సు చేశారు. అయితే లోక కంటకుడైన బాణాసురుడిని సంహరించడం కోసం తన తపస్సు పూర్తి కాకముందే భక్తుల కోరిక మేరకు శివకళ్యాణం జరగకుండా ఆగిపోయి అమ్మవారు కన్యారూపంలోనే ఉండిపోయారు. అమ్మవారికి కుంకుమార్చన, జలాభిషేకం, సామూహిక పారాయణాలు ఉంటాయి. వివాహం పూర్తికాకపోయినా తపస్సు అసంపూర్తిగా ఉన్నా, తన భక్తుల కోసం అక్కడే కొలువై ఉండాలని నిర్ణయించుకున్న ఆ మహాతల్లిని మనం పూజిస్తున్నాం. ఆమె ఆత్మార్పణకు గుర్తుగా కన్యకాపరమేశ్వరీ రూపంలో వెలసి నేటికి కోట్ల మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యన్ యుగంధర్ బాబు, సాయుధ బలగాల డిఎస్పీ శ్రీనివాసులు, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు మంజునాథ్, సురేష్‌బాబు, ఆర్ఎస్ఐలు హర్షవర్ధన్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్యాక్షన్ గ్రామాల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు - జిల్లా ఎస్పీ

- గోనెగండ్ల స్టేషన్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**గోనెగండ్ల, జనవరి, 20, ప్రభాతవార్త**
జిల్లాలో ఉన్న ఫ్యాక్షన్ గ్రామాలపై పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత పాటిల్ అన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా ఎస్పీ విక్రాంత పాటిల్, డీఎస్పీ భార్గవి గోనెగండ్ల పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. రికార్డును ఎస్పీ పరిశీలించారు. స్టేషన్‌లో జనవరి లో ఎన్ని కేసులు రిజిష్టర్ అయ్యాయి. వాటి పురోగతి గురించి సీఐ చంద్రబాబును అడిగి తెలుసుకున్నారు. మండలంలోని గ్రామాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆ గ్రామాలలో పర్యటించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారికి పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే ఆదుపు తప్పిన నేరగాళ్లను జిల్లా బహిష్కరణ చేసేందుకు సిద్దమని ఆయన తెలిపారు. ఫ్యాక్షన్ గొడవలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలను పోలీసులు విజిట్ చేసి ఆగ్రామ పరస్థితులను తెలుసుకోవాలని ఆదేశించారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. కావున ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. ప్రతి రోజు గ్రామాలలో పర్యటించి సైబర్ నేరగాళ్ల బారిన ప్రజలు పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టపడే వారికే వైఎస్సార్సీపిలో పదవులు

పార్టీ బలోపేతానికి పని చేయండి కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె జనవరి 20 ప్రభాతవార్త:**
వైఎస్ఆర్సిపి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే వారికే పదవులు ఉంటాయని గ్రామీణ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి పని చేస్తే 2029 లో కాటసాని రాంరెడ్డి 2.0 తప్పనిసరిగా చూపిద్దామని బనగానపల్లె నియోజకవర్గంమాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ నందు వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా ఎంపికైన షేక్ అనిల్ అభినందన సభకు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి అవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీలో పార్టీ బలోపేతం కోసం పని చేసే వారికి పదవులు ఉంటాయని అందుకు నిదర్శనమే అనిల్ కు దక్కిన యువజన విభాగం కార్యదర్శి పదవిని అన్నారు గ్రామీణ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి పని చేస్తే 2029లో అధినేత వైఎస్ జగన్ 2.0 మాదిరిగానే కాటసాని రామిరెడ్డి 2.0గా తప్పక చూపెడదామని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ ప్రముఖులు అత్తర్ జాహిద్ హుస్సేన్ అబ్దుల్ ఖైర్, గుండం నాగేశ్వర్ రెడ్డి అంబాటి రవికుమార్ రెడ్డి కునుకుంట్ల రామన్న సిద్దం రామ్మోహన్ రెడ్డి అబ్దుల్ ఫైజ్ సన్నల జనార్దన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గ్రామ సచివాలయ కన్వీనర్ సుబ్బు తల్లం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 22 ఏళ్ళకు మేల్కొన్న దేవదాయధర్మధాయశాఖ అధికారులు

**- ఆంధోళన చేపట్టిన దివ్యాంగులు**




**నందికొట్కూరు, జనవరి 20, ప్రభాతవార్తం:** పట్టణంలోని సర్వే నెంబరు 229 లో 14.10 ఎకరల భూమి శ్రీఆంజనేయస్వామి దేవస్థానానికి చెందిందని 22 ఏళ్ళ అనంతరం దేవదాయ ధర్మదాయశాఖ అధికారులు మేల్కోని అక్కడ దేవవదాయశాఖ చట్టం 30/1987 ప్రకారం ఎవరైనా ఆక్రమిస్తే శిక్షార్హులని బోర్డు ఏర్పాటు చేయడంపై ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. పట్టణంలోని కోటవీధిలో వెలసిన శ్రీఆంజనేయస్వామి దేవస్థానానికి దాదపు 140 ఎకరాల దేవుని మాన్యం ఉన్నట్లు రికార్డు తెలుపుతున్నాయి. అయితే ఇందులో 2004లో అప్పటి ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మారుతినగర్ పేరుతో దేవుని మాన్యం భూమిలో అన్ని మతాలవారిని కలుపుతు కాలనీ ఏర్పాటు చేశారు. ఆలాగే పగిడ్యాల రోడ్డు నందు 14.10 ఎకరాల భూమిలో దివ్యాంగులకు నివాస గృహాలు ఏర్పాటు చేసేందుకు వారికి పట్టాలు సైతం పంపిణి చేశారు. అక్కడ గృహాలు నిర్మించేందుకు కొన్ని ప్రభుత్వ నిభంధనల మేరకు 22 ఏళ్ళుగా నిలిచి పోయాయి. పట్టాలు పొందిన దివ్యాంగులు పట్టాలు ఇచ్చారు. స్థలం చూపిస్తే ఇళ్ళు నిర్మించుకుంటామని తిరుగుతునే ఉన్నారు. అయితే హాఠాత్తుగా ఇటీవలే దేవదాయధర్మదాయశాఖ అధికారులు ఇది శ్రీఆంజనేయస్వామి దేవస్థానానిది (దేవుని మాన్యం) అని బోర్డు పెట్టడంతో పాటు రాళ్ళను,చెట్లను తొలగించారు. ఈ విషయం తెలియడంతో దివ్యాంగులు వారికి ఇచ్చిన పట్టాలతో మంగళవారం దేవుని మాన్యం వద్ద ఆంధోళన చేపట్టారు. 22 ఏళ్ళుగా కాలనీల పేరుతో కోట్లు విలువ చేసే పదుల సంఖ్యలో దేవుని మాన్యం భూమి పంపకాలలో పోతున్న పట్టించుకోని దేవదాయధర్మశాఖ అధికారులు హాఠాత్తుగా రంగ ప్రవేశం చేయడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంక్షేమ పథకాల కింద పోయిన దేవుని మాన్యం భూములకు ఎంత నష్టపరిహారం వచ్చింది. అసలు వచ్చిందా లేదా వచ్చి ఉంటే ఆ డబ్బు ఎక్కడ జమచేశారో దేనికి ఖర్చు అయిందో ప్రజలకు (ధర్మకర్త మండలికి చెప్పాల్సిన అవసరం ఎంతైన ఉందని ఆలయ సంక్షేమము కోరే కమిటీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైన దేవదాయధర్మదాయ శాఖ అధికారులు పట్టణంతో పాటు మండల పరిధిలో శ్రీఆంజనేయస్వామి భూమి ఎంతో ఉందో బహిరంగంగా ప్రకటించాలని కమిటీ నిర్వాహకులు డిమాండ్ చేశారు.



## జిల్లా వ్యాప్తంగా నకిలీ వైద్యులపై ఉక్కుపాదం



**నంద్యాల, జనవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా నకిలీ వైద్యులపై కఠిన చర్యలకు సిద్ధమయినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ పేర్కొన్నారు. నకిలీ ఆర్ఎంపీ వైద్యుల వల్ల ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయన్నారు. అనుమతులు లేకుండా క్లినిక్‌లు నిర్వహిస్తే కేసులు నమోదు తప్పదని స్పష్టం చేశారు. ప్రత్యేక బృందాలతో ఆకస్మిక తనిఖీలు, అక్రమ క్లినిక్‌లను సీజ్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. నకిలీ వైద్యులపై సమాచారం ఇచ్చేవారికి పూర్తి రక్షణ ఉంటుందని జిల్లా వైద్యాధికారి డా. వెంకటరమణ వెల్లడించారు.

## మైపర్ ఫార్మసీ కళాశాలకు భారత విశ్వవిద్యాలయాల కమిషన్ గుర్తింపు

**కర్నూలు విద్య, జనవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** మదర్‌థెరిసా ఇన్స్టిట్యూట్ అఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ కళాశాలకు భారత విశ్వవిద్యాలయాల కమిషన్ (యూజీసీ) నుండి 2(ఎఫ్) గుర్తింపు లభించింది. ఈగుర్తింపు లభించడంతో కళాశాల విద్యాప్రమాణాలు, బోధన విధానాలు మరియు పరిశోధన కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం లభించనుందని కళాశాల యాజమాన్యం తెలిపింది. గుర్తింపు ద్వారా భవిష్యత్తులో వివిధ కేంద్ర ప్రభుత్వ విద్యా,పరిశోధన కార్యక్రమాలు మరియు అభివృద్ధి పథకాలలో పాల్గొనే అవకాశాలున్నాయని వారు పేర్కొన్నారు. ఇది కళాశాల స్థాపన నుంచి ఇప్పటి వరకు సాధించిన విజయాల్లో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అధ్యాపకులు, విద్యార్థులు మరియు సిబ్బంది సమిష్టి కృషిఫలితంగానే ఈగుర్తింపు సాధ్యమైందని కళాశాల డైరెక్టర్ డా.ఆదిమూలపు సతీష్ ఈసందర్భంగా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు. అకాడమిక్ డైరెక్టర్ డా.సతీష్, ప్రిన్సిపాల్ డా.ఎం రాజకుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.కాస్తర సురేష్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం



**కౌతాళం, జనవరి 20, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలోని వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారం ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన తదితర విశేష పూజలు నిర్వమించారు. పురవీధుల్లో పల్లకి ఊరేగింపు కార్యక్రమం నిర్వమించారు. వాసవీమాత అమ్మవారి గొప్పతనం గురించి, శక్తి గురించి ఆచార్యులు తెలియజేశారు. ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర పండుగా ప్రకటించినందుకు కూటమి ప్రభుత్వానికి, అందుకు కృషి చేసిన ఆర్యవైశ్య పెద్దలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఐక్యమత్యంగా ఉంటే ఏదైనా సాధించ గలమనడానికి ఆత్మార్పణ దినోత్సవం ఉదాహరణ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌతాళం మండలంలోని అన్ని గ్రామాల్లో ఆర్యవైశ్యుల సమక్షంలో ఆర్యవైశ్యుల కుల దేవత అయిన వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## పంచాయితీలకు సంపదను సృష్టించేవి యస్‌డబ్ల్యుపిసి కేంద్రాలు



**కోవెలకుంట్ల, జనవరి 20, ప్రభాతవార్త :** గ్రామ పంచాయితీలకు సంపదను సృష్టించేవి యస్‌డబ్ల్యుపిసిలేని డిప్యుటి యంపిడిఓ ప్రకాశ్‌నాయుడు అన్నారు. మంగళవారము కోవెలకుంట్ల పట్టణంలో ఉన్నచెత్త సంపద కేంద్రములో 3 రోజుల పాటు నిర్వహించే శిక్షణా కార్యక్రమాలు కోవెలకుంట్ల ఈఓ ప్రకావ్‌నాయుడు అద్వర్యంలో ప్రారంభమైనాయి. డిప్యుటి యంపిడిఓ ప్రకాశ్‌నాయుడు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలకు సంపదను సృష్టించే ఏకైన మార్గం తడిచెత్త, పొడి చెత్త కేంద్రాలే అని అయన చెప్పారు.ప్రతి గ్రామ పంచాయితీలు ఈ చెత్త సందప కేంద్రాలను కచ్చితంగా నాణ్యతతో నిర్వహించాలని చెప్పారు. 8మండలాలు అవుకు కొలిమిగుండ్ల, సంజామల, బనగాన పల్లె, కోవెలకుంట్ల, బేతంచెర్ల, రుద్రవరము డోన్ మండలాలల్లోని డిప్యుటి యంపిడిఓలు, ఈఓలు హాజరయ్యారు.

## బిజేపి పార్టి జాతీయ నూతన అధ్యక్షులుకు అబినందనలు



**నంద్యాల, జనవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి :** బారతీయ జనతా పార్టి జాతీయ అద్యక్షులుగా బాద్యతలు స్వీకరించిన నితిన్‌నబిల్‌కు నంద్యాల జిల్లా బిజేపి అద్యక్షులు అబిరుచి మదు కృతజ్ఞతలు తెలిపారు. అయన మాట్లాడుతూ పార్టిని సంస్థాగతంగా మరింత బలోపేతము చేయడములో నితిన్ నబిల్ నాయకత్వం కీలకంగా నిలుస్తుందన్నారు. పార్టి సిద్దాంతాలు జాతీయ వాద భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడముతో అయనకు విశేష అనుభవము ఉందన్నారు. ప్రదాని నరేంద్రమెడీ నాయకత్వంలో దేశం అబివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న వేళ జాతీయ అద్యక్షులుగా నితిన్‌నబిల్ పార్టికి మరింత శక్తిని అందిస్తారని అబిరుచి మదు విశ్వాసము వ్యక్తం చేశారు. బిజేపి నంద్యాల జిల్లా కమిటి తరుపున సంపూర్ణ మద్దత్తు తెలియజేస్తూ పార్టికి రాబోయో రోజుల్లో మరిన్ని విజయాలు సాదించాలని అయన అకాంక్షించారు.

## యువత మేలుకో.. చెడు అలవాట్ల జోలికి వెళ్లొద్దు




**ఆత్మకూరు, జనవరి 20, ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణగా మెలిగి ఉండాలని చెడు అలవాట్ల జోలికి వెళ్ళొద్దని ఆత్మకూరు సీఐ ఓ.మహేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఒంగోలు గౌతమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన డ్రగ్స్ వద్దు జీవితమే ముద్దు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సీఐ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చెడు వ్యసనాల వల్ల కలిగేనష్టం గురించి వివరించారు. విద్యార్థులు మంచి స్నేహాన్ని తప్ప చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి తల్లితండ్రులు తమ పిల్లలను ఉన్నతస్తాయి లో చూడాలని చదివిస్తారని మీరందరూ బాగా చదువుకొని తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని విజ్ఞప్తి చేశారు. గుట్కా,సిగరెట్, మొబైల్ ఎక్కువగా వాడటం చేయరాదని, చిన్న పిల్లలు మోటార్ సైకిల్ నడపడం చెయ్యరాదని తెలిపారు. ప్రతిఒక్క విద్యార్థి ప్రతిరోజు తన చదువు తన స్కూల్ అయిపోయిన తర్వాత ఆత్మకూర్ స్టేడియంలో క్రీడలు నేర్చుకోవాలని క్రీడలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే తమ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. యువత మంచిగా చదువుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ సుంకన్న, ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ ట్రెజరర్ నాగూర్ ఖాన్, కళాశాల అధ్యాపకులు సలీం, జయకృష్ణ,జావీద్, జబ్బార్, రాజేష్, స్పోర్ట్స్ క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## వంట చేస్తుండగా గ్యాస్ లీక్ మహిళలకు తీవ్ర గాయాలు

**నంద్యాల, జనవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి :**

నంద్యాల పట్టణంలోని విజయబాను కాటన్ మిల్ సమీపములోని చంద్రశేఖర్ నగరులో వంటి చేస్తుండా గ్యాస్ లీక్ మహిళలకు తీవ్ర గాయాలు అయినటుట్లు అలశ్యంగా వెలుగు చూసింది. వివరాలోకి వెళ్లితృఏ చంద్రశేఖరు నగరులో ఇక ఇంట్లో మహిళ వంట చేస్తుండగా పక్కనే ఉన్న సిలెండరునుండి గ్యాస్ లీక్ కావడముతో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదములో మహిళలకు తీవ్ర గాయాలు అయినట్లు సమాచారము. కుటుంబ సభ్యులు అమెను వెంటరనే చికిత్స కోసం అసుపత్రితికి తరలించారు.

## ఘనంగా వాసవీమాత ఆత్మార్పణం



**ఆదోనిలీగల్, జనవరి 20, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో మంగళవారం వాసవీమాత అగ్ని ప్రవేశం చేసిన పవిత్రమైన దినం కావడంతో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో వాసవీమాత ఆత్మార్పణం ఘనంగా నిర్వహించారు. ఉదయం వాసవీమాలధారులచే ఇరుముడి, 108 మంది మహిళలచే కళాశాలలు, పల్లకి ఉత్సవం, పురవీధులగుండా చేపట్టారు. వాసవీ హోమం, మహిళలచే కుంకుమార్చన, మహామంగళహారతి, ఆర్యవైశ్యులు అందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్మమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మిరియాల రాంప్రసాద్, కార్యదర్శి బింగి సూర్యమనోహరరావు, కోశాధికారి జె.పి.వాసు, ఉపాధ్యక్షులు టి.జి.రాంప్రసాద్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీలను అనగదొక్కుతున్న వైసీపీపై టిడిపి ఆగ్రహం



**కర్నూలు హాస్పిటల్, జనవరి 20, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ వేళ రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేస్తూ వైసీపీ నేతలు హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. తుని నియోజకవర్గం, కోటనందూరు మండలం అల్లీపూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, బీసీ నేత లాలం బంగారయ్యను కిరాతకంగా హత్య చేయడం ఇందుకు నిదర్శనమని తెలిపారు. వైసీపీ పాలనలో బీసీలపై దమనకాండ కొనసాగిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఉన్న రిజర్వేషన్లను తగ్గించి వేలాది మందిని రాజకీయంగా దూరం చేశారని ఆరోపించారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించడం, ఆదరణ వంటి పథకాలను రద్దు చేయడం ద్వారా బీసీలను ఆర్థికంగా దెబ్బతీశారని పేర్కొన్నారు. బీసీలపై జరుగుతున్న దాడులు, వేధింపులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రం సింగ్ పాల్గొన్నారు.

## లాభదాయకత.. పురోగతికి సరికొత్త ప్రమాణాలు అజురా

**కర్నూలు, జనవరి 20 ప్రభాతవార్త :** లాభదాయకత.. పురోగతికి సరి కొత్త ప్రమాణాలు అజురా సిరీస్ పరిచయం ఐఎల్ఎంసివి విభాగ రూపకల్పన చేయబడిన ఎక్సలెన్స్ అని టాటా మోటార్స్ లిమిటెడ్ ఎండి, సీఈవో గిరీష్ వాఘ్ తెలిపారు. కొత్త ట్రక్కులను ప్రారంభిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశం ట్రక్కింగ్ రంగంలో వేగంగా పరివర్తన చెందుతుందని అన్నారు. సమర్థవంతమైన లాజిస్టిక్స్ కోసం పెరుగుతున్న డిమాండ్ కారణమన్నారు. అజురా, రెండు అధునాతన అధిక సామర్థ్య పవర్ ట్రేయిన్ లు,తమ కొత్త (ఐఎంఓఈవి) ఆర్కి టెక్చర్ పై దేశంలోని విస్తృత శ్రేణి జీరో ఎమిషన్ ఎలక్ట్రిక్ ట్రక్కులు, టిప్పర్లు అన్నారు. అజురా శ్రేణి తేలికపాటి, మధ్యస్థ, విభాగంలో అత్యుత్తమ పనితీరు, సౌకర్యం, సమయ వ్యవధిని అందించడానికి ఉద్దేశించబడిందని చెప్పారు. భద్రతా ఫీచర్లు వంటివి సజావుగా అను సంధానం చేయబడి, తాము వారసత్వాన్ని ముందుకు తీసుకెళుతున్నట్లు చెప్పారు. 3.6 లీటర్ డీజల్ ఇంజన్ ద్వారా శక్తిని పొంది, 7 నుండి 19 టన్నుల కాన్ఫిగరేషన్ అందించబడుతుందని అన్నారు. ఇది ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ప్రమాణానికి పెంచిన ఏకైక దేశీయ తయారుదారుగా నిలిచిందని చెప్పడానికి తమకి ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## సర్వజన వైద్యశాలలో హెచ్వోడీలతో సమీక్ష సమావేశం



**కర్నూలు హాస్పిటల్, జనవరి 20, ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధనవంత్రి కాన్ఫరెన్స్ హాల్‌లో ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్ని విభాగాల హెచ్వోడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విభాగాల పనితీరు, పేషెంట్ సేవలపై సమగ్రంగా చర్చించారు. ఎన్టీఆర్ వైద్య సేవలో పెరుగుతున్న కేసుల దృష్ట్యా లక్ష్యాలను అధిగమించేలా సేవలు అందించాలని సూచించారు. ఈ-హాస్పిటల్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అమలు చేయాలని హెచ్వోడీలకు ఆదేశించారు.ఓపీ, ఐపీ, డిశ్చార్జ్, ఫార్మసీ విభాగాల్లో డేటా ఎంట్రీ ఖచ్చితంగా జరగాలని తెలిపారు. పేషెంట్ల ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.వైద్యులు, సిబ్బంది సమయపాలనపాటించాలని ఆదేశించారు.క్యాజువల్టీకి వచ్చే పేషెంట్లకు తక్షణ వైద్య సేవలు అందించాలని చెప్పారు. ఆసుపత్రిలో సర్ప్రైజ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.సమయపాలన పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శానిటేషన్ మెరుగుపరచాలనిసూచించారు. సెక్యూరిటీ సేవలను పటిష్టం చేయాలని ఆదేశించారు. ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. నమోదు లేకపోతే గైర్హాజరుగా పరిగణిస్తామని హెచ్చరించారు.వైద్యాధికారులు, హెచ్వోడీలు పాల్గొన్నారు.

## ఘనంగా వేమన జయంతి వేడుకలు



**కర్నూలు సీటీ, జనవరి 20, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం అల్లూరుగ్రామంలో వేమన జయంతి సందర్భంగా వేమన ఫౌండేషన్ ఎస్ ఎస్‌బిఎన్ కాలేజ్ క్యాంపస్ అనంతపురం వారి ఆధ్వర్యంలో చేపట్టినటువంటి వేమన పద్య పోటీల కార్యక్రమంలో అల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రెండవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు పిల్లలు 60 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు.వారిలో ఎం.గౌరి ప్రథమ, సన ద్వితీయ, దీపిక తృతీయ స్థానంలో నిలిచారు.ప్రాథమిక స్థాయిలో సాదియా ప్రథమ, తేజస్విని ద్వితీయం, అజయ్ తృతీయస్థానంలో నిలిచి ప్రశంసాపత్రాలను మెమెంటోలను, బహుమతులను అందు కున్నారు. వారిని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పెర్సీ ఇమ్మానియేల్, పిఎస్ హెచ్ఎం బివిఎన్ ప్రసాద్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థుల ఉన్న తిని కొనియాడారు. వేమన సాహితీ సేవను ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్తలుగా తెలుగు ఉపాధ్యాయులు మద్దిలేటి ఎస్జిటి ఉపాధ్యాయిని డి.హసీనాబీ వ్యవహరించి వేమన జయంతి వేడుకను విజయవంతం గావించి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



## కృష్ణమ్మపై కేబుల్ బ్రిడ్జి అద్భుతం.. తిరుమల యాత్ర లక్ష్యవారధి

**(మొదటి పేజీ తరువాయి ) :** మీదుగా వైయస్ఆర్ జిల్లా జమ్ములమడుగు వరకు రూ.1080 కోట్లు వెచి ్చంచి జాతీయ రహదారి-167కే నిర్మిస్తున్నారు. ఇందులో తీగల వంతెనకు రూ.818 కోట్లు వెచ్చించనున్నారు. ఫిబ్రవరి 18 వరకు టెండర్ ప్రక్రియకు అవకాశం కల్పించారు. అదేనెల 17న టెండర్లు ఖరారుచేసి పనులు చేపట్టనున్నారు.

**బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ బ్రిడ్జి కం బ్యారేజ్‌:** ఈవంతెన నిర్మాణం కోసం రాయలసీమ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బైరెడ్డి సుదీర్ఘ పోరాటం చేశారు. ఆయన కేవలం రోడ్డు వంతెన మాత్రమే కాకుండా దీనిని బ్రిడ్జి కం బ్యారేజ్‌గా నిర్మించాలని డిమాండ్‌చేస్తు వచ్చాఉ. ఈవంతెన మంజూరు కావడం ఒక విజయం అయినప్పటికి బైరెడ్డి అశించిన బ్యారేజ్ కల మాత్రం ప్రశ్నార్థకంగా మారుతుంది. దీనికి సంబంధించి ప్రధానంగా మూడు అంశాలు చర్చనీయాంశంగా అవుతున్నాయి.

**బ్యారేజ్ వర్సెస్ ఐకానిక్ బ్రిడ్జి:** బైరెడ్డి ప్రధాన డిమాండ్ సిద్దేశ్వరం వద్ద 60 అడుగుల ఎత్తుతో బ్యారేజ్ నిర్మించి సుమారు 50 టిఎంసిల నీటిని నిల్వచేయాలనేది తద్వారా రాయలసీమలోని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులెటర్ ద్వారా వరదనీరు సమయంలో నీటిని తరలించవచ్చవని ఆయన లక్ష్యం కానీ కేంద్ర ప్రభుత్వం కేవలం కేబుల్ స్టేడ్ బ్రిడ్జి ఎన్‌హెచ్-167కే కి మాత్రమే అమోదం తెలిపింది. అంటే నీటి నిల్వకు అవకాశం ఉండదని కేవలం రవాణాకు మాత్రమే. చావు అంచున ఉన్న రాయలసీమకు సిద్దేశ్వరం బ్యారేజ్ ఒక సంజీవని బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పదే పదే పిలుపునిచ్చారు. ఈవంతెన రావడం ద్వారా రవాణా సమస్య తీరి ఆయన పోరాటంలో ఒకభాగం నేరవేరినప్పటికి సాగునీటి లక్ష్యం మాత్రం అసంపూర్తిగా మిగిలిపోయేలా కనిపిసో ్తంది. అందుకే ఈ ప్రాజెక్టు అటు హర్షాన్ని, ఇటు సంతృప్తిని మిగిల్చినట్లయింది. కేంద్ర మ ంత్రి నితిన్ గడ్కరీ చొరవతో మంజూరైన ప్రాజెక్టు ప్రస్తుతం టెండర్ల ప్ర క్రియ ముగించుకొని నిర్మాణదశకు చేరుకుంటుంది. ఈవారధి పూర్తి అయితే అది కేవలం రెండు రాష్ట్రాలను కలపడమే కాదు కోట్లాది మంది యాత్రికుల కష్టాలను తీరుస్తు ప్రాంతీయ ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తుంది.

## క్రిష్ణగిరిలో మండల సర్వసభ్యసమావేశం

**క్రిష్ణగిరి, జనవరి 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో ఈనెల 23వ తేది శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరుగునని యం.పి.డి.ఓ మెహన్‌కుమార్ తెలిపారు. ఈ సమావేశం నకు మండలస్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావలెనన్నారు.గ్రామాల్లో ఏమైన సమస్యలుంటే సభ దృష్టికి తీసుకొని వస్తే సభలో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

## రైతులు స్ప్రేర్ పంపులను సద్వినియోగం చేసుకోవాలి



**దేవనకొండ, జనవరి 20, ప్రభాతవార్త;** అక్షిత చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రైతులకు అందించిన స్ప్రేర్ పంపులను సద్వినియోగం చేసుకోవాలని దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు పేర్కొన్నారు. మండలంలోని జిల్లెడ బుడకల గ్రామంలో మంగళవారం అక్షిత చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రైతులకు 50 శాతం సబ్సిడీతో స్ప్రేర్ పంపులను పంపిణీ చేశారు. దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు చేతులమీదుగా రైతులకు స్ప్రేర్ పంపులను అందించారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ అక్షిత చారిటబుల్ ట్రస్ట్ సబ్సిడీతో రైతుల ప్రయోజనార్థమై స్ప్రేర్ పంపులను అందించడం సంతోషించదగ్గ విషయమన్నారు. అక్షిత చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## పట్టా భూములపై మఠం ముసుగులో దోపిడీ



**మంత్రాలయం, జనవరి 20, ప్రభాతవార్త;** మండలంలోని మంచాల గ్రామంలో తరతరలాలుగా రైతులు సాగు చేసుకుంటున్న పట్టా భూములను అక్రమంగా రాఘవేంద్రస్వామి మఠం ఇనాం భూములుగా మార్చడం రైతులపై జరిగిన ఘోరమైన దోపిడీ, రాష్ట్రస్థాయి కుట్ర అని బహుజన సమైక్య సమితి (బీఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ తీవ్రంగా మండిపడ్డారు. ఈనాడు పత్రికలో వెలువడిన కథనానికి స్పందిస్తూ మంత్రాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చిలకలడోన దేవపుత్ర ఆధ్వర్యంలో మండల కమిటీ నాయకులు స్వామినాథం,బాలస్వామి, ఏసన్న, చిన్నబాలస్వామి తదితరులతో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. 1969 కంటే ముందే రిజిస్ట్రేషన్లు జరిగి, 2009 వరదల వరకూ పట్టా భూములుగా ఉన్న భూములను 2012-14 మధ్యలో ఒక్కసారిగా ఇనాం భూములుగా మార్చడం అంటే రైతుల జీవనాధారంపై కత్తి పెట్టడమే అని ఆయన అన్నారు. పట్టా భూములను ఎవరు, ఏ చట్టం ప్రకారం మఠానికి దానం చేశారో ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ మార్పిడికి కారణమైన రెవెన్యూ అధికారుల తప్పిదాల వల్ల 600 మంది రైతులు దశాబ్దకాలంగా ప్రభుత్వ పథకాలు, పెట్టుబడి సాయం, రుణ సౌకర్యాలు కోల్పోయి రూ.8 కోట్లకు పైగా నష్టపోయారని తెలిపారు. ఇది కేవలం పరిపాలనా తప్పిదం కాదు, రైతులపై చేసిన నేరం అని స్పష్టం చేశారు. గతంలో నవాబులు భూములు దానం చేశారంటూ అధికారులు చెబుతున్న వాదనలు పూర్తిగా అబద్ధాలు అని అన్నారు. రాఘవేంద్రస్వామి మఠానికి ఇప్పటికే వేలాది ఎకరాల భూములు ఉన్నాయని, వాటిపై స్థానిక ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని విమర్శించారు. మంత్రాలయం ప్రాంతానికి చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులకు సాగు హక్కులు కల్పించే వరకు బీఎస్ఎస్ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుని మంచాల గ్రామ రైతుల భూములను 1బీ, అడంగల్‌లో పట్టా భూములుగా పునరుద్ధరించకపోతే కలెక్టరేట్ల ముట్టడి, రెవెన్యూ కార్యాలయాల ముట్టడి, రాష్ట్రస్థాయి రైతు ఉద్యమాలు చేపడతామన్నారు. రైతుల భూముల కోసం అవసరమైతే రోడ్లెక్కుతాం, జైళ్లకైనా వెళ్తాం కానీ భూముల్ని మాత్రం వదిలిపెట్టమని రామతీర్థం అమరేష్ హెచ్చరించారు.

## పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**అవుకు, జనవరి 20, ప్రభాతవార్త:** పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అవుకు మండల టిడిపి అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి అన్నారు. అవుకు మండల పరిధిలోని రామాపురం గ్రామంలో పశు వైద్యురాలు భారతీదేవి ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పశు ఆరోగ్య శిబిరాలను పారి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా పశువులకు వచ్చే వ్యాధులను ముందస్తుగా గుర్తించిన నివారణ చర్యలు చేపట్టడమేకాకుండా పాడి రైతులకు ఆర్థిక నష్టం కలవకుండా జాగ్రత్తపడవచ్చని తెలిపారు. పశువుల పోషణ వ్యాధి నిరోధకతపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి దూడలకు, గేదెలకు నటన నివారణ మందులను త్రాగించారు. పాడి రైతులకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ రాజేష్, ఏహెచ్‌ఏలు మహేంద్ర ,నవీన్, పశు వైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పేర.. హంద్రీ చెర..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రియల్టర్ల నిర్మాణాలుకర్నూలు నగరంలో భూముల ధరలు ఆకాశాన్ని తాకడంతో నది మధ్యలో ఉన్న భూములపైన కొందరి రియల్టర్ల కన్ను పడింది. దీంతో నది పడగను మింగేస్తూ వ్యాపారాలు మొదలయ్యాయి. ఓ బడా రియల్ ఎస్టేట్ సంస్థ ఏకంగా నది పరివాహక ప్రాంతంలో ఇల్లు నిర్మించి అమ్మకాలు జరిపింది. ఈ అంశంపై ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడంతో గతంలో పని చేసిన కలెక్టర్ సృజన స్పందించారు. ఆ రియల్టర్ చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అయితే రెవెన్యూ అధికారులు ఆ రియల్టర్లకు నోటీసులు ఇచ్చి వదిలేశారు. చివరకు కలెక్టర్ ఆదేశాలను బుట్ట దాఖలు చేశారు. ఆ తర్వాత కూడా పత్రికల్లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. యువగళం పాదయాత్ర సమయంలో ప్రస్తుత మంత్రి నారా లోకేశ్ కూడా అప్పట్లో హంద్రీ నది ఆక్రమణలపై ఫిర్యాదులు అందాయి. అయినప్పటికీ రెవెన్యూ అధికారుల్లో మాత్రం కదలిక లేదు. దీంతో ఓ రియల్టర్ ఇప్పటికీ కూడా దర్జాగా ఇల్లు పూర్తి చేసి విక్రయాలు సాగిస్తున్నాడు. నదిలో అభివృద్ధి పనులా! నగర పాలక సంస్థ"అభివృద్ధి" పేరుతో హంద్రీనదిలో వాకింగ్ ట్రాక్, పార్క్ లాంటి పనులు మొదలు పెట్టింది. ఆనంద్ థియేటర్, రాజ్ విహార్ పరిసరాల్లో నది మధ్యలోనే మట్టిని తోలించి పనులు చేయడంతో నగర ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. నదిలో అభివృద్ధి పనులా? లేక కబ్జారాయుళ్లకు రక్షణ కవచమా అన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులే నదిలో నిర్మాణాలు చేపడితే కబ్జారాయులకు మరింత ఆక్రమణలకు అవకాశం ఇచ్చినట్టే కదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మూడు శాఖలు ఏం చేస్తున్నట్టు?కర్నూలు నగర నడి బొడ్డున ప్రవహించే హంద్రీ నది నేడు కబ్జారాయుళ్ల దెబ్బకు చిక్కి శల్యమవుతోంది."అభివృద్ధి" పేరిట నది ప్రవాహానికి నగర పాలక సంస్థ అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్నా ఇరిగేషన్ అధికారులు సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. మున్సిపల్ అధికారుల తప్పుడు నిర్ణయం, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం, రెవెన్యూ అధికారుల అలసత్వం వెరసి నగర ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. కొత్త ప్రభుత్వం వచ్చాక, ఇరిగేషన్, రెవెన్యూ, మునిసిపల్ అధికారులు కలిసి హంద్రీనది హద్దులను గుర్తిస్తూ కొంతమేర హద్దులు వేశారు. చాలాచోట్ల హంద్రీ నది ఆక్రమణకు గురైనట్టు అధికారికంగానే చెబుతున్నారు. కానీ గుర్తించడమే తప్ప, తొలగింపుపై మాత్రం నోరు మెదపడం లేదు. దీంతో నోటీసులు ఇవ్వడం, ఆపై మౌనం పాటించడం పరిపాటిగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి నోటీసులతో ఒరిగేదేంటో. . అక్రమ కట్టడాలను గుర్తిస్తూ కల్లూరు తహసిల్దారు మరోసారి రియల్టర్లకు నోటీసులు పంపించారు. మూడు వందల వరకు అక్రమ కట్టడాలను గుర్తించి నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఇది వాస్తవ చర్యలకు ముందడుగుగా మారుతుందా? లేక గతంలో మాదిరిగానే నోటీసులు ఇచ్చి ఫైళ్లలో పెట్టే ప్రక్రియకే పరిమితమవుతుందా? అనే సందేహాలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. ఇలాంటి నోటీసులు గతంలో కూడా పలుమార్లు ఇచ్చి అక్రమ కట్టడాల తొలగింపులో చర్యలు తీసుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. నోటీసులు ఇవ్వడం, వారి నుంచి మామూళ్లు దండుకోవడం సర్వసాధారణమైపోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాగే ఉంటే మూల్యం చెల్లించుకోక తప్పదా? 2009లో కర్నూలు నగరం భయంకర వరదలను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. నాటి వరదలు మాయని గాయాన్ని మిగిల్చాయి. కబ్జాలను అడ్డుకోకపోతే నది ప్రవాహానికి అడ్డంకులు పెరిగి ఆస్తి నష్టమే కాదు ప్రాణ నష్టం కూడా జరగక తప్పదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలను కాపాడాల్సిన అధికారులు కాలయాపనతో సరిపెడితే ఏదో ఒకరోజు నగరమంతా మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

## ఉర్దూ అకాడమీ చైర్మన్‌ను కలిసిన ముల్లా మోయిన్



**హొళగుంద, జనవరి 20, ప్రభాతవార్త;** గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్‌నసీర్, ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్‌షుబ్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్‌హసన్‌బాషాలను మర్యాదపూర్వకంగా టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షులు ముల్లా మోయిన్ మంగళవారం కలిశారు. ఆయన మాట్లాడుతూ ఉర్దూ భాషాభివృద్ధి, ఉర్దూ అకాడమీ బలోపేతం, మైనార్టీ విద్యా- ఉద్యోగ అవకాశాలు, హజ్‌యాత్ర నిర్వహణలో మెరుగైన సౌకర్యాలు, ముస్లిం సమాజానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలపై ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షుబ్లీతో విస్తృతంగా, సానుకూలంగా చర్చించడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా ఉర్దూ భాషకు రాష్ట్రస్తాయిలో మరింత గౌరవం కల్పించాల్సిన అవసరం, ఉర్దూ ఉపాధ్యాయులు, గ్రంథాలయాల అభివృద్ధి, మైనార్టీ యువతను విద్య, ఉద్యోగ రంగాల్లో ముందుకు తీసుకెళ్లే అంశాలపై స్పష్టమైన దృష్టితో ఈ సమావేశం సాగిందన్నారు. టీడీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యతగా తీసుకుంటూ ముందుకు సాగుతోందన్నారు. రాబోవు రోజుల్లో కూడా మైనార్టీ వర్గాల అభివృద్ధికి మరిన్ని మంచి నిర్ణయలాలు తీసుకుంటామని నేతలు భరోసా ఇచ్చారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబునాయుడకు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫారూక్‌లకు, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం ప్రసాద్, మైనార్టీవర్గాల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# చదువు మూరెడు వైద్యం బారెడు అన్న చందంగా.. ఆర్.ఎం.పి.ల వైద్యం

- జలుబు చేసిన ల్యాంబ్ టెస్టింగ్‌కు వెళ్ళాల్సిందే
- కర్నూలు డాక్టర్లకు సైతం రిపోర్టుతో సిఫారస్
- కనుచూపు మేరలో కానరాని జిల్లా పర్యవేక్షణాధికారులు

**ఆలూరు,జనవరి 20,ప్రభాతవార్త:** నియోజకవర్గం కేంద్రమైన ఆలూరుతో పాటు అన్ని గ్రామాలలో చదువు బారెడు వైద్యం మూరెడు అన్న రీతిలో ఆర్.ఎం.పి. వైద్యుల చికిత్సలు కొనసాగడంతో ప్రజల ప్రాణాలు గాలిలో దీపం లా తయారు అయిందనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. నియోజకవర్గం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు విధులకు ఎప్పుడు వస్తారో రారో వారికే తెలియదు. కారణం బళ్ళారి నుండి కర్నూలు నుండి వారు విధులకు రావాలి. వచ్చిన వారు సాయంత్రం అయిందంటే వెళ్ళి పోతు రోగులను తమ క్లినిక్‌ల వద్దకు రావాలని సూచిస్తున్నారు. దీంతో ప్రజలు ప్రైవేట్ క్లినిక్‌లకు, సామాన్యులు అంత ఆర్.ఎం.పి. వైద్యుల వద్ద వెళుతుంటారు. దీంతో ఆర్.ఎం.పి.ల వైద్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నది. కేవలం ప్రదమ చికిత్సలు చేసి పంపాల్సిన వీరు ఎంబిబిఎస్ డాక్టర్ల కంటే పెద్దపెద్ద అద్దె భవనాలు తీసుకొని స్తాయికి మించి వైద్యంతో పాటు మంచాలు ఏర్పాటు చేసి సైలెన్ బాటిళ్ళను ఎక్కించి అవసరమైతే చిన్నచిన్న ఆపరేషన్లు చేస్తు వైద్యం అంధిస్తున్నారు. అంతే కాక కొంత మంది స్వయంగా మెడికల్ దుకాణాలు, ల్యాబ్‌లు ఏర్పాటు చేసుకొని తమ వైద్య వ్యాపారం చేస్తు ప్రజల నుండి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ నిలువు దోపిడి చేస్తున్నారనే చర్చలు జోరుగా సాగుతున్నాయి. చిన్న జబ్బులు, జలుబు చేసిన వీరు ల్యాబ్‌లో పరీక్షలు చేయించుకోవాలని కమీషన ఇచ్చే ల్యాబ్‌లకు వెళ్ళాలని సూచిస్తారు. అత్యంత వెనుకబడిన ఈ ప్రాంతంలో అంత కూలీనాలీ చేసుకొని జీవించేవారు అధికం కావడంవలన వీరు ర్.ఎం.పి. వైద్యులను ఆశ్రయిస్తారు. అక్కడ చికిత్సతో పాటు మందులు సైతం వారు అమ్మడం వలన తప్పని సరిగా తీసుకోవాల్సిందే. అవి బయట ఎక్కడ దొరకవు కావున ఎంత చెబితే అంత చెల్లించి మందులు కొనాల్సిందే. ఆర్.ఎం.పి. వైద్యులు లేని గ్రామం అంటూ ఉండదు, ఇక పట్టణంలో ప్రైవేట్ క్లినిక్‌లు



పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. వీరికి ప్రభుత్వ నిభంధన ప్రకారం ఉన్నాయో లేదో అడిగే నాధుడే లేడు. పర్యవేక్షించాల్సిన జిల్లా వైద్యాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ప్రైవేట్ క్లినిక్‌ల నిర్వాహాకుల మరియు ఆర్.ఎం.పి.వైద్యుల దోపిడికి ప్రజలు బలి అవుతున్నారు. ఇప్పటికైనా సంభంధిత ఉన్నతాధి కారులు తగు చర్యలు తీసుకోవాలని వివిధధ ప్రజా సంఘాల నాయకులు డిమండ్ చేశారు.

# దుఖాణాదారులు.. బహిరంగ వేలంపాటలకు డుమ్మా..!

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి20,ప్రబాతవార్త**

శ్రీశైలదేవస్థానంలో లీజుగడువు ముగిసిన దుఖాణాలకు సంబందించిన బహిరంగ వేలంపాటల నిర్వహాణను దేవస్థానం అధికారులు రెండవ రోజున మల్లికార్జున కల్యాణ మండపంలో ఏర్పాట్లు చేసారు. ఈ వేలంపాటల నిర్వహాణకు డిఈఓ ఆర్.రమణమ్మ,ఏసి చంద్రశేఖర్‌రెడ్డి, పర్యవేక్షకులు యం.శ్రీనివాసరావులు ఉన్నారు. మొదటి రోజున జరిగిన వేలంపాటల ప్రక్రియ మధ్యాహ్నం వరకు స్థబ్దతగా ఉన్నా తరువాత వేలంపాటలను పాడేందుకు దుఖాణాదారులు కొందరు ముందుకు రావడం జరిగింది. అ తదుపరి కొంత గందరగోళం నెలకొంది. దేవస్థానం రెండవరోజు బహిరంగ వేలంకు ఏర్పాట్లు చేసినప్పటికి దుఖాణాదారులు ఎవ్వరు కూడా ముందుకు రాలేదు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక సిఐ జీవన్ గంగనాద్‌బాబు పర్యవేక్షణలో పోలిస్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసారు. అదే విధంగా దేవస్థానం సిఎస్ఓ శ్రీనివాసరావు పర్యవేక్షణలో దేవస్థానం సెక్యూర్యుటిని




ఏర్పాటు చేసారు. దుఖాణాదారులు ఎవ్వరు కూడా రాకపోవడంతో దేవస్థానం అదికారులు సాయంత్రం వరకు ఉండి పోవడం జరిగింది. దుఖాణాదారుల దేవస్థానం విధానానికి వ్యతిరేకంగా బిష్మించుకొనిపోవడంతో ఖాళీ కుర్చిలతోనే బహిరంగ వేలం ముగిసినట్లుగా వాతవరణం నెలకొంది. ఈ బహిరంగ వేలంపాటలను దుఖాణాదారులు వ్యతిరేకతను దేవస్థానం ఎటువంటి నిర్ణయం ప్రకటిస్తుందో వేచి చూడాల్సిఉంది. ఈ దుఖాణాల బహిరంగ వేలంపాటలకు ప్రత్యామ్నాయంగా అన్‌లైన్ పాటలను దేవస్థానం నిర్వహించే అవకాశం, నిబందన ఉంటే బాగుడునేమో అన్న వాదనలు కూడా కొందరు దుఖాణాదారుల్లో చర్చ జరిగింది.

# పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం

**- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి**



**ఆదోనిటౌన్, జనవరి 20, ప్రభాతవార్త;**

పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 55 మంది లబ్ధిదారులకు రూ.22,59,030 చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గ ప్రజలపై వారి ఆరోగ్యం పట్ల ప్రేమను చూపుతున్న సీఎం చంద్రబాబునాయుడికి, ఆదోని నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా పేదలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో నియోజకవర్గం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎప్పుడు దరఖాస్తులు పెట్టినా వెంటనే మంజూరు చేసి పేద ప్రజలకు అందిస్తున్నందుకు సీఎంకు ధన్యవాదాలన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**- 24న బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా**



**నందికొట్కూరు, జనవరి 20,ప్రభాతవార్త:**

ఈ నెల 24న పట్టణంలోని బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో జరిగే భారీ మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు, యువకులు సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని నియోజకవర్గం శాసన సభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. దాదాపు 1800 లు పైగా ఉద్యోగాలు అవకాశాలు కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్‌డిసి) ఆధ్వర్యంలో 24న నిర్వహించే మెగా జాబ్ మేళా పోస్టర్లను ఎమ్మెల్యే విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు నిరుద్యోగ నిర్మూలను కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో బాగంగా నిర్వహిస్తున్న ఈ ఆవకాశాన్ని నిరుద్యోగులు ఉపయోగించుకొని ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు పొంది తమ కెరీర్‌లో స్థిరపడాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి.ఎస్.సత్యానారాయణ, ప్రిన్సిపాల్ జి.ఎం.మన్సూర్ అహ్మద్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీనువాసులు, కో-ఆర్డినేటర్లు రమణ, కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం -ఎమ్మెల్యే కేఈ



**తుగ్గలి,జనవరి 20,ప్రభాతవార్త:**

ప్రజా ఆరోగ్యానికి ఆర్థిక భరోసా నిచ్చి ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. మంగళవారం పత్తికొండ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామానికి చెందిన చల్లా రామచంద్ర కు సి.ఎం.సహాయనిధి రూ. 35 వేల చెక్కును అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు సి.ఎం.సహాయనిధి పథకం పేదలకు గొప్ప వరమని, ప్రజలకు నాణ్యమైన వైద్యం అంధించేందుకు కూటమి ప్రభుత్వం అహోర్నిశలు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి జిల్లాల గ్రంధాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, జయరాముడు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే జనరల్ మేనేజర్ డోన్ రైల్వే స్టేషన్ సందర్శన

**డోన్ జనవరి 20 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపీపీ రేగాటి రాజశేఖర్ రెడ్డి , వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, మండల అధ్యక్షుడు సోమేశ్ యాదవ్‌కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి మన రాష్ట్ర మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎంతో శ్రమకూర్చి కేంద్ర రైల్వే శాఖ ద్వారా మంజూరు చేయించిన రైల్వే అండర్ పాస్ నిర్మాణం పనులను ఇంతవరకు ప్రారంభించక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గతం లో ఆగస్టు 2025 లో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు రైల్వే డివిజనల్ మేనేజర్ గుంతకల్లు వారికి వినతి పత్రాన్ని సమర్పించిన విషయాన్ని తెలియపరచి,దయచేసి వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ పుర ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

# మత్తు పదార్థాలు ఏకాగ్రత జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తాయి -సి.ఐ

**నందికొట్కూరు,జనవరి 20,ప్రభాతవార్త:**

యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలకు అలవాటు పడితే అవి మెదడుపై తీవ్ర ప్రభవం చూపి శ్రద్ధ, ఏకాగ్రత జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తుందని ఎక్సైజ్‌శాఖ సి.ఐ.రామాంజనేయులు తెలిపారు. నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు..వాటి పర్యవసానాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో సి.ఐ.మాట్లాడుతు మాదకద్రవ్యాలలో ఉండే రసాయనం వ్యక్తులను బానిసలుగా మారుస్తుందన్నారు. గంజాయి సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమదాలు సంభవిస్తాయని, మత్తు పదార్థాలు సేవించిన వ్యక్తుల్లో చిత్రభ్రమలు మొదలు అవుతాయని వారు మానసికంగా, శారీరకంగా తీవ్రంగా కుంగిపోయి వారు ఏమి చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితులలోకి వెళ్ళిపోతారని దీంతో కుటుంబాలకు, సమాజానికి దూరం అవుతారని కావున విద్యార్థులు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో అలవరుచుకొని మంచి భవిషత్తుకు అడుగులు వేయాలని సి.ఐ.తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎక్సైజ్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**కొరియర్ సర్వీసు కార్యాలయాలు తనిఖీ :**

జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్‌శాఖ సి.ఐ.రామాంజనేయులు పట్టణంలోని కొరియర్ సర్వీసు (పార్శల్ సర్వీస్) కార్యాలయాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సంధర్భంగా సి.ఐ. నిర్వాహాకులకు సలహాలు సూచనలు ఇస్తూ ఏదైనా



నిషేధిత వస్తువు పార్శల్ సర్వీసులో గుర్తిస్తే వెంటనే పోలీసు వారికి కానీ ఎక్సైజ్ అధికారులకు కాని సమాచారం ఇవ్వాలన్నారు. బాగ చదువుకున్న యువకులు డబ్బు ఆశతో కొన్ని రకాల పార్శల్ సర్వీసు ద్వారా తెప్పించి మాదక ద్రవ్యాలు తయారు చేసేందుకు పాల్పడుతున్నారని కావున నిర్వాహాకులు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు,.

# నియోజకవర్గంలో బాలనాగిరెడ్డి 2.O అమలు చేస్తాం

**- మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి**

**మంత్రాలయం, జనవరి 20, ప్రభాతవార్త;**

రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మంత్రాలయం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి 2.0ను అమలు చేస్తామని, ఈ విషయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినా వినే ప్రసక్తే లేదని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాంపురం గ్రామంలో వైసీపీ పార్టీ సంస్థాగత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్.వి.మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే కార్యకర్తలకు న్యాయం చేస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న మండల స్థాయి అధికారులు తమ తీరును మార్చుకోవాలన్నారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదన్నారు. ప్రస్తుతం అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లోబడి కేసులు నమోదు చేస్తున్న అధికారులను మరిచిపోమన్నారు. నా కార్యకర్తలపై అక్రమంగా కేసులు నమోదు చేస్తే వారికి అండగా నేనే వస్తానన్నారు. నా కార్యకర్తలు, నాయకులు నా కుటుంబంతో సమానమన్నారు. నాపై ఉన్న నమ్మకంతో వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. నా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. నియోజకవర్గంలో ఉన్న న్యూట్రల్ ఓటర్‌లను గుర్తించాలన్నారు. పార్టీ ఆదేశాల మేరకు పార్టీ కమిటీలను వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు



నాయకులు, కార్యకర్తలు కష్టపడి గెలిపించాలని కోరారు. కార్యకర్తలకు పార్టీ తరపున ప్రత్యేక గుర్తింపు కార్డు ఇస్తామన్నారు. కార్యకర్తలకు ఈ గుర్తింపు కార్డు చాలా విలువైనదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి, వైసీపీ మండలాధ్యక్షుడు భీంరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, మురళిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, భీమయ్య, జక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సహించాలి

**: 5,000 హెక్టార్లలో డ్రిప్ ద్వారా ఉద్యాన పంటలు**

**కర్నూలు, జనవరి 20, ప్రభాతవార్త :**

జిల్లాలో రైతులను ఉద్యాన పంటల సాగు వైపు ప్రోత్సహించేలా సమగ్ర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. రైతులకు నిరంతర ఆదాయం వచ్చేలా పంటల ఎంపిక, సాగు విధానాల్లో అధికారులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ప్రతి పంటలో అధిక దిగుబడి, మెరుగైన లాభాలు వచ్చేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఉల్లి సాగు చేస్తున్న రైతుల్లో కనీసం 25 శాతం మంది ఉద్యాన పంటల వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఉల్లి రైతులకు నాణ్యమైన విత్తనాలతో డిబ్లర్ విధానంలో సాగు చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ రైతులకు ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహకాలు అందిస్తోందని, ఆ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. రైతులు మామిడి, డ్రాగన్ ఫ్రూట్, ఆవకాడో, జామ, సపోట వంటి పండ్ల పంటలు, అలాగే జాస్మిన్, మారిగోల్డ్, రోజా తదితర ఖరీదైన పూల పంటల సాగు వైపు మళ్లేలా ప్రోత్సహించాలని అన్నారు. మల్బరీ తోటల అభివృద్ధి ద్వారా పట్టు పరిశ్రమను బలోపేతం చేయాలని, ఎమ్మిగనూరు, పత్తికొండ ప్రాంతాల్లో ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా రైతుల భూమి విస్తీర్ణ



వివరాలతో పట్టిక రూపొందించి సమర్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు మండలాలకు ఒక కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తున్నదని వెల్లడించారు. జిల్లాలో పాల ఉత్పత్తి, కోడిగుడ్ల ఉత్పత్తి, పశుసంపద గణనీయంగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్, ఉద్యానవన అధికారి మదన్మోహన్ గౌడ్, మండల ఎక్స్టెన్షన్ అధికారులు, జిల్లా వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని.. ప్రతిఒక్కరు నిషేధించాలి

**- నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్**

**కర్నూలు మున్సిపల్, జనవరి 20, ప్రభాతవార్తః**

నగరంలో ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతిపౌరుడు స్వచ్ఛందంగా నిషేధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయం నుండి ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీ వరు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించేందుకు చైతన్యం కలిగిస్తు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కౌన్సిల్‌హాల్లో నమస్తే కార్యక్రమంలో భాగంగా మురుగు నాళాలు, సెప్టిక్ ట్యాంకుల కార్మికులకు వ్యక్తిగత రక్షణ కిట్లను అందించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం



అమలుచేస్తున్న విధి విధానాలను ప్రతిఒక్కరు తప్పక పాటించాలన్నారు. ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి హానికలిగించే ప్లాస్టిక్ వాడకం నిషేదించడంలో ప్రతిఒక్కరు సహకరించాలన్నారు. రీసైక్లింగ్‌కు ఉపయోగపడని ప్లాస్టిక్ సంచులు అతిగా వాడి ఎక్కువగా పడేస్తున్నారన్నారు. దీంతో భవిష్యత్తులో చాల ప్రమాదం సంభవిస్తుందని పర్యావరణ హితులు హెచ్చరిస్తున్నారు. ప్రమాదకరమైన రసాయనాలను ఫ్లెక్సీ తయారీల్లో వాడుతున్నారని ముఖ్యంగా క్యాడ్మియం, సీసం వాడకం వల్ల అవి భూమిలో కరిగిపోవడం లేదని తెలిపారు. దీంతో జంతువులు తెలియక ప్రమాదాల బారినపడే అవకాశాలున్నాయన్నారు. ఏటా భారీ సంఖ్యలో పక్షులు, జీవులు ఈప్లాస్టిక్ బారినపడి నశిస్తున్నాయని అవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డా.నాగప్రసాద్ బాబు, ఎస్ఈ విష్ణుమూర్తి, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు కోఆర్డినేషన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**కోడుమూరు,జనవరి 20, ప్రభాతవార్త ః**

కూటమి ప్రభుత్వ మద్దత్తు ధరతో కందుల కొనుగోలు కే ంద్రాలను కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రారంభించారు. మంగళవారం కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కందులకు క్వింటాళ్లకు 8వేల రూపాయలకు ప్రభుత్వ మార్కుఫెడ్ ద్వారా కొనుగోలు చేసే సౌకర్యం కల్పించిందన్నారు. రైతులు పండించిన దిగుబడులను దళారుల చేతిల్లో మోసపోకుండా ప్రభుత్వమే రైతుల ఇళ్లకు వచ్చి పండిన పంటలను రైతులు లాభసాటిగా ఉండే విధంగా కొనుగోలు చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఖరీఫ్‌లో అధిక వర్షాలకు దెబ్బతిన్న ఉల్లి పంటలకు కూడా కూటమి ప్రభుత్వం ఆదుకుందన్నారు. నష్ట పోయిన ఉల్లి రైతులకు హెక్టార్‌కు 50వేల రూపాయలు అందించి రైత్తు కన్నీటిని తుడిచిందన్నారు.



కోడుమూరు మండలానికే దాదాపు 27 కోట్ల రూపాయలను అందించిందన్నారు. గత ప్రభుత్వాలు ఏనాడు రైతుల సంక్షేమానికి చేసింది ఏదీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా చైర్మన్ నాగేశ్వరరావు, కోడుమూరు ఎడిఏ సాలురెడ్డి,స్థానిక వ్యవసాయ అధికారి రవిప్రకాష్,కోడుమూరు మండల టీడీపీ కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి,స్థానిక టీడీపీ నాయకులు గంగాధర్,సీతారాముడు, వెంకటేశ్వర్లు, విజయయాదవ్,ప్రభాకర్,బడేసా గౌడ్, అయ్యప్ప, బ్రిటీష్ రాముడు,కోడుమూరు డిసిఎంఎస్ మేనేజర్ నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య.. నీ సొమ్ము గోవిందా..!?

**అవుకు రూరల్, జనవరి 20, ప్రభాతవార్తః**



నంద్యాల జిల్లా అవుకు పట్టణంలోని ప్రముఖ దైవక్షేత్రమైన శ్రీకాశీ విశ్వనాధస్వామి ఆలయ సొమ్ము కొందరి స్వార్థపరుల జేబుల్లోకి వెళ్తున్నట్లు గుర్తించి గతంలో ఆదాయం కుబేరం అభివృద్ధి శూన్యం అనే శీర్షికను ప్రచురించడం జరిగింది. ఈశీర్షికపై ఆలయ కమిటీ ఎటువంటి స్పందన లేకపోవడంతో మౌనమే దీనికి అంగీకారం అన్నట్లుగా అవుకు పట్టణ ప్రజలు గుస గుస లాడుతున్నారు. భక్తుల విరాళాలు ఏమౌతున్నాయో తెలియక, కనీస సౌకర్యాలు లేక ఆలయం వెల వెల బోతుంది. ఈ అవినీతి అరోపణలపై యాజమాన్యం, పూజారి మౌనం వహించడం వెనక మర్మమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఆదాయ వ్యయాల లెక్కలు తేల్చాలని ఆలయ ప్రతిష్టను కాపాడాలని ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఆలయ ప్రతిష్ట మసకబారుతుందని వెంటనే దేవాదాయశాఖ రంగంలోకి దిగాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమగ్ర విచారణ జరిపి ఆదాయ వ్యయాలను బహిర్గతం చేయకపోతే అందోళనలు ఉధృతం చేస్తామని భక్తులు హెచ్చరిస్తున్నారు. దైవసంపదను కాపాడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని భక్తులు, ప్రజలు కోరుకుంటున్నారు.

# ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయ నియామక పరీక్షలు

**: 14 పోస్టులకు షెడ్యూల్ విడుదల ఈనెల 25 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు**

**కర్నూలు, జనవరి 20, ప్రభాతవార్త :**

కర్నూలు జిల్లాలోని వివిధ ఎయిడెడ్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టుల భర్తీకి సంబంధించి రాత పరీక్షల షెడ్యూల్‌ను మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి ప్రకటించారు. ఈ పరీక్షలు కల్లూరు మండలం, దుపాడు వద్ద ఉన్న డాక్టర్ కె.వి. సుబ్బారెడ్డి స్కూల్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ పరీక్షా కేంద్రంలో నిర్వహించనున్నారు. పరీక్షల వివరాల ఇలా ఉన్నాయి.

మసూదియ అరబిక్ ఉన్నత పాఠశాలలోని స్కూల్ అసిస్టెంట్ తెలుగు పోస్టుకు జనవరి 25న ఉదయం 9 నుండి 11 గంటల వరకు, ఉర్దూ పోస్టుకు అదే రోజు మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. జనవరి 27న ఉదయం పూట మసూదియ పాఠశాలలోని స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ మరియు పి.ఇ.టి పోస్టులకు, అదే రోజు మధ్యాహ్నం యం.హెచ్. అప్ప ఉన్నత పాఠశాలలోని స్కూల్ అసిస్టెంట్ తెలుగు మరియు హిందీ పోస్టులకు పరీక్షలు నిర్వహించనున్నారు. అలాగే, జనవరి 30వ తేదీన ఉదయం సునీత అప్పర్ ప్రైమరీ స్కూల్ సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు, మధ్యాహ్నం మసూదియ అరబిక్ ప్రైమరీ స్కూల్ ఎస్ జి టి పోస్టులకు పరీక్షలు జరుగుతాయి. చివరగా జనవరి 31న మధ్యాహ్నం మసూదియ అరబిక్ ఉన్నత పాఠశాల లోని ఎస్ జి టి పోస్టులకు పరీక్ష నిర్వహించబడుతుంది. అభ్యర్థులు తమ హాల్‌టిక్కెట్లను సంబంధిత వెబ్‌సైట్ ద్వారా తమ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేదీని నమోదు చేసి డౌన్‌లోడ్ చేసుకోవాలని అధికారులు సూచించారు. ఆన్‌లైన్‌లో హాల్‌టిక్కెట్లు పొందని వారు కర్నూలులోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం లో సంప్రదించాలని డిఇఓ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉరుకుంద ఈరన్నస్వామి వారి హుండీ లెక్కింపు

**- హుండీ ఆదాయం రూ.73,39,542**

**- 19 గ్రాముల బంగారం, 4 కేజీల 700 గ్రాముల సిల్వర్**



**కౌతాళం, జనవరి 20, ప్రభాతవార్త;**

మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్నస్వామి వారి ఆలయంలో మంగళవారం దేవస్థానం డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణాధికారి కె.వాణి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేపట్టారు. ఇందులో రూ.73,39,542 నగదు, 19 గ్రాముల బంగారం, 4 కేజీల 700 గ్రాముల సిల్వర్ వచ్చినట్లు తెలిపారు. 40 రోజులకు సంబంధించిన హుండీని లెక్కిచడం జరిగిందన్నారు. స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు, వసతి కల్పిస్తామని డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణాధికారి కె.వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో హుండీ పర్యవేక్షన అధికారి బి.సుధాకంరరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్, డిస్ట్రిక్ట్ ఎండోమెంట్స్ అధికారి కర్నూలు, పీసీ రాంప్రసాద్, గ్రేడ్-1 కార్యనిర్వహణాధికారి గ్రూప్ టెంపుల్స్ ఆదోని, దేవస్థాన పర్యవేక్షకులు, అర్చకులు, ఇతర సిబ్బంది, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఉరుకుంద దేవస్థాన సిబ్బంది, శ్రీ భ్రమరాంబ సేవా సమితి ఆదోని వారు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం

**మంత్రాలయం, జనవరి 20, ప్రభాతవార్త;**

మండల పరిధిలోని మాధవరం అంతర్ రాష్ట్ర చెక్ పోస్టు వద్ద కర్ణాటక మద్యం స్వాధీనం చేసకుఉన్నట్లు ఎక్సైజ్ సీఐ ప్రసాద్‌రావు మంగళవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు... పెద్దకడబూరు మండలం కంబళదిన్నె గ్రామానికి చెందిన సతీష్ అనే వ్యక్తి కర్ణాటకలోని గిల్లేసూగూరు గ్రామం నుంచి చెక్‌పోస్టు మీదుగా మద్యం తరలిస్తుండగా తమ సిబ్బందితో మద్యం పట్టుకున్నట్లు వెల్లడించారు. వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. వీరి వెంట సిబ్బంది రమణబాబు, గులకన్న తదితరులు ఉన్నారు.